
ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
## నిజామాబాద్
శుక్రవారం 16 ఫిబ్రవరి 2024 పేజీలు 8

# ఎన్ఎస్ఎఫ్ స్థలాలు హాంఫట్



- నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్లు
- కార్మికుల భూములు మాయం
- కలెక్టర్, ఎమ్మెల్యే పైనే ఆశలు
- బీఆర్ఎస్ లో చక్రం తిప్పిన నేత
- స్థలాలు సబ్జా కోసమే కాంగ్రెస్ లో చేరిక

**బోధన్ లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ (ఎన్ఎస్ఎఫ్) కార్మికుల స్థలాలపై నేతలపై కబ్జాదారుల కన్ను పడింది. నిన్నటి వరకు బిఅర్ఎస్ లో ఉండి చక్రం తిప్పి ఈ స్థలాలను కొట్టి వేయాలనే ప్రయత్నం ఫలించలేదు. అప్పట్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ఎస్ఎఫ్ భూముల రిజిస్ట్రేషన్ల, బదిలీలను నిలిపి వేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇచ్చింది. దీంతో సదరు నేత అడ్డదారిలో భూములు కొట్టేసెందుకు ఏకంగా కాంగ్రెస్ లో చేరారు. దానికి తోడు నకిలీ పత్రాలను సృష్టించి రిజిస్ట్రేషన్ల చేయించుకునే పనిలో పడ్డారు. ఇంతకు ఈ కథ ఏమిటో ఒక్కసారి తెలుసుకోండి...**



(నిజామాబాద్ ప్రతినిధి – ప్రజాజ్యోతి – ఎడ్ల సంజీవ్)

### ఇది సంగతి...

ఎన్ఎస్ఎఫ్ కార్మికుల నిమిత్తం ఇళ్ళ స్థలాల కోసం ఆచన్ పల్లి, ఫాండుఫారంలో కొంత భూమిని కేటాయించి ఆరు బ్లాకులుగా ఏర్పాటు చేశారు. వీటిలో 77 ప్లాట్లను భవిష్యత్తు అవసరాల దృష్ట్యా జీరో ప్లాట్లుగా వదిలేశారు. ఇప్పుడు ఈ ప్లాట్ల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో ఈ స్థలాలను కబ్జా చేసేందుకు ఓ నాయకుడు రంగం సిద్ధం చేసుకున్నారు. దీని కోసం కొంత మందితో ఆ స్థలాలను కబ్జా చేయించారు. వారి ఆధీనములో ఉన్నాయని వారికే పట్టాలు ఇవ్వాలని గతంలో అర్డిఓగా పని చేసిన అధికారితో చేతులు కలిపి 15 మందికి పట్టాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు ఫైల్ పంపారు. కానీ కలెక్టర్ దీనిపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని బోధన్ ఏంఅర్ఓకు పంపారు. అయితే ఏంఅర్ఓ మాత్రం అక్కడ ఎవరు కబ్జాలో లేరని, అవి ఎన్ఎస్ఎఫ్ కు చెందిన భూములు అని నివేదిక ఇవ్వడం విశేషం. అయినప్పటికీ 77 ప్లాట్లలో ఆరు ప్లాట్ల కబ్జా చేశారు. వీటిలో మూడింటిలో ఇళ్ళ నిర్మాణం కూడా చేయడం గమనార్హం. ఇలా కబ్జాలకు పునాది వేశారు. అప్పట్లో కబ్జాకు పప్పులు ఉడకాక పోవడంతో నకిలీ పత్రాలు తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసుకునే పనిలో పడ్డారు. ఈ తరుణంలో ప్రభుత్వం మారడంతో వెంటనే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి మకాం మార్చారు.

మిగతా 2లో..

## ఇందూర్ అర్బన్ నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీ లో లేవనేత్తిన

- ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:



తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో జీరో అవర్ సమయం లో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా గారు మాట్లాడుతు మొదట తన పైన నమ్మకంతో గెలిపించి అసెంబ్లీ కి పంపిన ఇందూర్ నియోజకవర్గ ప్రజలకు అసెంబ్లీ సాక్షిగా ధన్యవాదములు తెలుపుతూ అనంతరం నియోజకవర్గం లో ఉన్న సమస్యల పై మాట్లాడుతు పేదలకు ఉండటానికి కనీసం నీడ కూడా లేని వాళ్ళు చాలా మంది ఉన్నారని, గత ప్రభుత్వాలు డబుల్ బెడ్ రూమ్ అని చెప్పి మా నియోజకవర్గం లో అర్హులైన వారికీ ఒక్కటి కూడా ఇవ్వలేదని, కట్టినవికూడా నిరూపయోగంగా ఉన్నాయని,వాటి మరమత్తులకు నిధులు కేటాయించి వాటిని అర్హులైన వారికీ

మిగతా 2లో..

## సంత్ సేవాలాల్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:



మిగతా 2లో..

## రైస్మిల్లుల యజమానులు ఈనెల ఆఖరిలోగా తమ టార్గెట్ ను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి , ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:



భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ)కి జిల్లాలోని రైస్ మిల్లర్ ల యజమానులు ఇవ్వాల్సిన బియ్యం టార్గెట్ ఈనెల 29 లోగా పూర్తి అయ్యేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. రోజూ వారి టార్గెట్ నిర్దేశించుకుని టార్గెట్ పూర్తి చేయాలన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో రైస్ మిల్లర్స్ ,ఉప తహశీల్దార్ లతో సీఎంఆర్ డెలివరీ వేగవంతం పై సమీక్ష సమావేశం

మిగతా 2లో..

# ఇందూర్ అర్బన్ నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీ లో లేవనేత్తిన

(మొదటిపేజీ తరువాయి..)

వెంటనే కేటాయించాలని అలాగే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 3,500 ఇల్లు నియోజకవర్గనికి ఇస్తాను అన్నది కానీ నియోజకవర్గం లో అర్హులైన వారు ఎక్కువ ఉన్నారని 7,000 ఇల్లు అర్బన్ కి మంజూరు చేయాలనీ వారు డిమాండ్ చేయడం జరిగింది, అలాగే నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలు అధ్వానమైన స్థితిలో ఉన్నాయని గత ప్రభుత్వల నిర్లక్ష్యం వల్ల కనీస మౌలిక సౌకర్యాలు కూడా లేవని,రాష్ట్ర ప్రభుత్వం,ఇంచార్జ్ మంత్రి గారు స్పందించి వెంటనే వచ్చే విద్య సంవత్సరానికి అన్ని వసతుల కల్పనకు తగిన నిధులు మంజూరు చేయాలనీ డిమాండ్ చేసారు,మరియు నియోజకవర్గం లో జాతీయ స్థాయి క్రీడాకారులు ఉన్నారని వారికీ ప్రోత్సాహంగా స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వనికి విజ్ఞప్తి చేసారు, నియోజకవర్గం లో ప్రభుత్వ ఆసుపత్రి లో కూడా మౌలిక వసతులు సరిగా లెవ్వని రోగులు నానా అవస్థలు పడుతున్నారని మౌలిక వసతుల కల్పనతో పాటు వెయ్యి పడకల ఆసుపత్రిగా పునరుద్ధించాలని వారు డిమాండ్ చేయడం జరిగింది,అలాగే నియోజకవర్గంలో అంతర్గత రోడ్స్, డ్రైనేజ్ కూడా అధ్వణంగా ఉన్నాయని, వాటికోరాకు ప్రతేక నిధులు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేసారు, అలాగే అర్బన్ లో దేవాలయాల భూములు అక్రమణలకు గురి అయినవి అని వాటిని పరిరక్షించాలని, అలాగే అతి పురాతన దశబ్దల చరిత గల ఖిల్లా రామాలన్నీ పర్యటన కేంద్రగా మార్చాలని డిమాండ్ చేసారు, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ రూపురేకలు, గుర్తులు, చిహ్నాలు మారుస్తున్నట్లు నిజామాబాదు జిల్లా పేరు కూడా మర్చి ఇందూర్ గా నామకరణం చేయాలనీ డిమాండ్ చేసారు.

# సంత్ సేవాలాల్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశయాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. అన్నారు. సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల బాధ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా గిరిజన ఉద్యోగులకు సెలవు సైతం ప్రకటించిందని గుర్తు చేశారు. చెడు వ్యసనాలకు, దురలవాట్లకు దూరంగా ఉంటూ, సమాజ హితానికి పాటుపడాలని శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ చేసిన బోధనలు ఎంతో మందిని ప్రభావితం చేసి సన్మార్గంలో నడిపించాయని అన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ సమాజ ప్రగతిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ హితవు పలికారు. గిరిజనుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగురావు, వివిధ శాఖల అధికారులు, గిరిజన సంఘాల బాధ్యులు పాల్గొన్నారు .



# ఎన్ఎస్ఎఫ్ స్థలాలు హాంఫట్

(మొదటిపేజీ తరువాయి..)

### ఆ జీఓ సంగతి ఏమిటి.?

ఒకవైపు ఎన్ఎస్ఎఫ్ భూములను రక్షించడం సవాల్ గా మారింది. మరోపక్క కొందరు నేతలే ఈ భూములను కబ్జా చేసుకునేందుకు జీఓ నం. 49ని తెరపైకి తెచ్చారు. దీనిని అడ్డం పెట్టుకుని అధికారులకు కాసులు ఎర వేసి పావులు కదుపుతున్నారు. ఈ జీఓను అడ్డం పెట్టి జిల్లా కలెక్టర్ కు ఫైల్ పంపారు. కానీ అప్పటి కలెక్టర్ జీఓ చెల్లుబాటు కాదని, ఎంఆర్వో ను నివేదికను కోరడం గమనార్హం. ఇప్పటికే సుమారు 3 వందల ఎకరాల వరకు కబ్జాలకు గురి అయినట్లు అంచనాలు ఉన్నాయి. ఈ భూముల పరిరక్షణకు ఎన్ఎస్ఎఫ్ కోర్ కమిటీ ఉన్నప్పటికీ నామ మాత్రంగా మారింది. ఈ కమిటీ ఉత్తర ప్రత్యుత్తరాలకే పరిమితం అయ్యారు. కానీ ఈ జీఓపై అధికారులు సైతం స్పష్టతను ఇవ్వడం లేదు. కానీ ఈ జీఓ ద్వారా కాంగ్రెస్ కీలక నేతలను అడ్డం పెట్టుకొని ఈ కబ్జా ప్లాట్లను బినామీల పేర్లతో నొక్కేసి ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

### ఆ రిజిస్ట్రేషన్ల సంగతి ఏమిటి.?

ఇప్పటికే ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీ చుట్టు పక్కల ఉన్న ఖాళీ స్థలాలతో పాటు అచన్ పల్లి, ఫాండుఫారం, నర్సాపూర్, బెలాల్ శివారులోని స్థలాలను కబ్జా చేసుకున్నారు. వీటిలో కొన్నిటిని రెవెన్యూ శాఖకు చెందిన నకిలీ పత్రాలను తయారు చేసి ఎం అర్ ఓ కార్యాలయం నుంచి ఆన్ లైన్ చేశారు. మరికొన్ని చోట్ల ఇంటి నంబర్ల వేసి ఏకంగా రిజిస్ట్రేషన్ల చేసుకున్నారు. ఇందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చక్రం తిప్పి ముప్పైకి పైగా రిజిస్ట్రేషన్ల ను చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో బోధన్ నియోజక వర్గానికి చెందిన బి అర్ ఎస్ కు చెందిన ముఖ్య నాయకుడు బహిరంగంగానే భూమి కబ్జా చేసిన సంగతి తెలిసిందే. ఇదే తరహాలో ఇప్పుడు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి అనుచరుడిగా మారి ఈ స్థలాలను నొక్కేసి పనిలో పడ్డారు. ఎన్ఎస్ఎఫ్ కార్మికులకు చెందాల్సిన భూములను అక్రమంగా కబ్జా చేసేందుకు అధికార పార్టీ నేతలే కుట్ర చేయడం గమనార్హం.

### స్పందించాల్సింది ఎమ్మెల్యే, కలెక్టర్...

కాంగ్రెస్ ప్రభుతం అధికారంలోకి రాగానే ఎన్ ఎస్ ఎఫ్ భూముల రిజిస్ట్రేషన్ల కు తెర లేపారు. మరోవైపు ఫ్యాక్టరీ తెరిపించేందుకు కమిటీ వేశారు. కానీ భూములను పరిరక్షించడం మరిచి పోయారని విమర్శలు ఉన్నాయి. దీంతో పాటు అక్రమార్కులు సైతం కబ్జాలకు పావులు కదుపుతున్నారు. కానీ వీటిని రక్షించాల్సిన వారిలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పైనే ఉంది. ఈ విషయంలో ఏ మేరకు చర్యలు చేపడతారో వేచి చూడాలి మరి.

# అంగన్వాడి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాం

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:** ఎంప్లాయ్ JAC జిల్లా చైర్మన్ శ్రీ అలుక కిషన్ గారు, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్ గారు హాజరై అంగన్వాడి ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి అంగన్వాడీ ఉద్యోగులందరూ సంఘటితంగా, ధైర్యంగా ఉన్నప్పుడే తమ హక్కుల సాధన సాధ్యపడుతుందని, ఏ ఒక్క అంగన్వాడీ ఉద్యోగ సోదరీమణునికి అన్యాయం చేయుటకు పూనుకున్న వారిని ఎంతటి వారైనా ఉపేక్షించమని టీఎన్జీవో సంఘం వారికి అండగా ఉందని తెలియజేస్తూ... ఈ కింది డిమాండ్లపై ఏక వాక్య తీర్మానం చేశారు



1) ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అంగన్వాడీ ఉద్యోగుల జీతభత్యాలు ప్రతి నెల ఒకటో తేదీని చెల్లించాలని
2) అంగన్వాడీ ఉద్యోగులు వారి విధులతోపాటు నిర్వహిస్తున్న BLO అదనపు విధులకు గాను అదనపు బత్యం చెల్లించాలని
3) అంగన్వాడి ఉద్యోగుల ఖాళీలను రోస్టర్ పద్ధతిన కాకుండా, మెరుగైన సేవలందించే ఉద్యోగులకు మాత్రమే విధుల్లోకి తీసుకోవాలని
4) అంగన్వాడి కేంద్రాల హౌస్ రెంట్ బిల్లులు ఇతరత్రా చెల్లింపులన్నీ సకాలంలో చెల్లించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని
5) వేసవికాలంలో ప్రభుత్వ పాఠశాలకు సరిసమానంగా అంగన్వాడి కేంద్రాలకు కూడా వేసవి సెలవులు మంజూరు చేయాలని
6) ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఏర్పాటు చేయాలని
7) గత రెండు నెలల నుండి ఇవ్వవలసిన జీతభత్యాలు ఈనెల 20వ తేదీలోపు చెల్లింపులు జరిగే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు

ఇట్టి కార్యక్రమంలో కేంద్రం సంఘ బాధ్యులు పోల శ్రీనివాస్, M.సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, సంజీవయ్య, జాకీర్ హుస్సేన్, ఉమ కిరణ్, సత్యం, మరియు అంగన్వాడి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తార, అనురాధ మరియు అంగన్వాడి ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరయ్యారు

# రైతు ఉద్యమాన్ని అనిచివేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించండి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:** కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకొని తమకు రావాల్సిన హక్కుల కోసం చేస్తున్న ఉద్యమాన్ని పాశావికంగా అణిచివేస్తున్న కేంద్ర వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాల్సిందిగా తెలంగాణ పసుపు రైతుల సంఘం తరపున కోరుతున్నాను. రైతులు రాజకీయాలకు అతీతంగా సంయుక్త కిసాన్ మోర్చా(Non-Political) ఆధ్వర్యంలో గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకొని

1. MSP గ్యారెంటీ చట్టం చేయాలి
2. M.S. స్వామినాథన్ కమిషన్ రిపోర్టును అమలు చేయాలి
3. రైతు రుణమాఫీ చేయాలి అని ప్రధాన డిమాండ్ల సాధన కోసం రైతు సంఘాలు "చలో ఢిల్లీ" పిలుపునిచ్చి ఢిల్లీకి బయలుదేరిన రైతులను BJP రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కడికక్కడ నిలిపివేసి, ముళ్ళ కంచెలు ఏర్పాటు చేయడం కాక భాష్పవాదం గోళాలు రబ్బర్ బుల్లెట్స్ ప్రయోగిస్తూ దమనకాండను ప్రయోగిస్తూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నియంతృత్వ పోకడలు ప్రదర్శిస్తు న్నది , భారత రైతులను తెలంగా ణ పసుపు రైతులను మధ్యప్రదేశ్, మహారాష్ట్ర పోలీసులు, పంజాబ్ నుండి బయలుదేరిన రైతులను హర్యానా పోలీసులు, రాజస్థాన్, యూపీ రైతులను ఢిల్లీ పోలీసులు



తమ తమ రాష్ట్ర బార్డర్లలో నిలిపి వేస్తూ ఉద్యమాన్ని అందదుక్కాలని చూస్తున్నారు. ఏదో విధంగా మధ్యప్రదేశ్ పోలీసుల కన్ను కప్పి తెలంగాణ పసుపు రైతుల సంఘం అధ్యక్షుడు కోటపాటి నరసింహం నాయుడు పంజాబ్ చేరుకొని సంగ్రూర్ జిల్లా హర్యానా సరిహద్దులోని కరోసి బార్డర్లో ధర్నా చేస్తున్న రైతులకు సంఘీభావం ప్రకటించడం జరిగిం ది. ఈరోజు మరొకసారి చర్చలకు ఆహ్వానిం చిన కేంద్ర ప్రభుత్వం రైతుల కోరుతున్న న్యాయమైన డిమాండ్లను అంగీకరించి మరొకసారి ప్రధానమంత్రి రైతులకు క్షమాపణ చెప్పాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాను.

# రైస్మిల్లుల యజమానులు ఈనెల ఆఖరిలోగా తమ టార్గెట్ ను పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

నిర్వహించారు. రైస్ మిల్లుల యజమానులు రోజువారి లక్ష్యాలు పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. లక్ష్యాలు పూర్తి చేయని మిల్లుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లక్ష్యం పూర్తి చేయని మిల్లులను సీజ్ చేసి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. ఉప తహసిల్దార్లు ప్రతినిత్యం రైస్ మిల్లను పరిశీలించి రైస్ మిల్ పేరు, మిల్లింగ్ చేసిన వివరాలు తమకు వాట్సాప్ ద్వారా తెలియజేయాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు సహాయ పౌర సరఫరాల అధికారి నిత్యానంద్, జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షుడు కంచర్ల లింగం, రైస్ మిల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈవీఎంల ఎఫ్.ఎల్.సి ప్రక్రియలో భాగంగా లోడ్ టెస్ట్

## పరిశీలించిన కలెక్టర్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి) ప్రక్రియలో భాగంగా గురువారం లోడ్ టెస్ట్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఈవీఎం గోడౌన్ ను సందర్శించి లోడ్ టెస్ట్ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికలలో గరిష్ట సంఖ్యలో అత్యధిక మంది అభ్యర్థులు పోటీలో ఉన్న పక్షంలో, అభ్యర్థుల సంఖ్యను అనుసరిస్తూ బ్యాలెట్ యూనిట్లను వినియోగించాల్సి ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఎఫ్.ఎల్.సీ సందర్భంగా గురువారం ఒక్కో కంట్రోల్ యూనిట్ కు నాలుగేసి చొప్పున బ్యాలెట్ యూనిట్లను అనిసంధానిస్తూ వాటి పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో ఈ.సీ.ఐ.ఎల్ ఇంజినీర్లు ఈ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు.

కలెక్టర్ వెంట జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## కందకుర్తిలో సానిటేషన్ పనులను పరిశీలించిన ఎంపిటిసి



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 : గ్రామపంచాయతీ పరిధిలో గత వారం రోజుల నుండి నిర్వహిస్తున్నటువంటి పారిశుద్ధ వారోత్సవాలలో జరుగుతున్నటువంటి పనులను ఎంపీటీసీ అసద్ బేగ్ పరిశీలించారు. గురువారం గ్రామంలో పలువార్డులలో చేపట్టినటువంటి మురికి కాలువల పరిశుభ్రత, పాఠశాలలో పరిశుభ్రత, ఇతర వాటి పనులను ఆయన పరిశీలించారు. ప్రజలకు తాగునీరు, ఇతర సౌకర్యాలపై పంచాయతీ కార్యదర్శికి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ సాజిద్ బేగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మూడు ఖాళీ టిప్పర్ల స్వాధీనం



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 :** రెంజల్ మండలంలోని పేపర్ మిల్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక రవాణా చేపడుతున్నారని టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని దాడులు నిర్వహించడంతో అక్కడ ఖాళీ టిప్పర్లు కనిపించడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మూడు ఖాళీ ఇసుక టిప్పర్లను రెంజల్ పోలీస్ స్టేషన్కు తరలించినట్లు అధికారులు తెలిపారు.

## మౌలాలి తాండలో సేవాలాల్ జయంతి వేడుకలు

**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 :** శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని రెంజల్ మండలంలోని మౌలాలి తండాలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఆలయం వద్ద ఉదయం నుండి పూజా కార్యక్రమాలను, బోగు బండారిని నిర్వహించారు. సేవలాల్ మహారాజ్ జీవితాంతం దేశ ప్రజల కోసం, బంజరుల అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాదవ్ సునీత బాబు నాయక్, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు షబ్బీర్ అలీ

## తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పంచరెడ్డి చరణ్




**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:** తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ శాఖలకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పంచరెడ్డి చరణ్ గారి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంచరెడ్డి చరణ్ గారు మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తగా రాజకీయ జీవితం ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజల గుండెల్లో ప్రియతమ నేతగా ముద్ర వేసుకున్న నాయకుడు మా షబ్బీర్ అలీ సార్ గారని ఆయన అన్నారు.గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా ఎల్లప్పుడు ఆయన ప్రజాభివృద్ధి ధ్యేయంగా పనిచేశారని, అతి చిన్న వయసులో ఎమ్మెల్యేగా, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ,ప్రత్యేక రాష్ట్రంలో ఎమ్మెల్సీగా శాసనమండలి ప్రతిపక్ష నేతగా ఆయన విధులు సమర్థవంతంగా నిర్వర్తించారని ఆయన అన్నారు. ఆయన ఏ పదవి చేపట్టిన ఆ పదవికే వన్నెతెచ్చిన వ్యక్తి అని.గతంలో YSR క్యాబినెట్ సభ్యునిగా, షబ్బీర్ అలీ గారు సమాచార , ప్రజా సంబంధాలు, ఇంధనం, బొగ్గు, మైనారిటీల సంక్షేమం, వక్ఫ్ , ఉర్దూ అకాడమీ, - NRI వ్యవహారాల ముఖ్యమైన శాఖలను ఎలాగైతే సమర్థవంతంగా నిర్వర్తించారో ప్రస్తుతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారులుగా కూడా ఆయన అనుభవం ఆలోచన విధానంతో గొప్ప నిర్ణయాలు తీసుకొని భవిష్యత్తులో ఆయా వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడతారని ఆయన అన్నారు. షబ్బీర్ అలీ సార్ గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని ఈ సందర్భంగా మేమంతా ఆకాంక్షిస్తున్నామని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ నరన్ దీప్, రమేష్,అఖిల్, శివ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజం షుగర్ ఫ్యాక్టరీ ప్రభుత్వ పరం చేసుకోవాలి

## -బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 :** భోజనం నిజం షుగర్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పరం చేసుకొని రైతులకు, కార్మికులకు ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యేండల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం రెంజల్ మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బోధన్ నియోజకవర్గంలోని రైతులను, కార్మికులను, ప్రజలను ఆదుకోవాలంటే వెంటనే ప్రభుత్వం నిజం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించి, ప్రభుత్వ పరం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసినటువంటి కమిటీ సిఫారసును వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారం కోసమే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 100 రోజుల్లో చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారం దాహాన్ని తీర్చుకున్నారని, ప్రభుత్వ పరం మాత్రం చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కూడా చొరవ చూపి, నిజం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వపరం చేసి, ప్రజలను, కార్మికులను, రైతులను ఆదుకునేందుకు కమిటీ ఏర్పాటు లో సభ్యుడై ఉన్నందున వెంటనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలన్నారు. రెంజల్ మండలంలో గోదావరి మంజీరా నదుల నుండి భారీ ఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని, సాయంత్రం నుండి తెల్లవారుజాము వరకు భారీ ఎత్తున టిప్పర్లు ట్రాక్టర్లు, లారీల ద్వారా రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలుగుతున్న పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ లోలపు రజిని, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్ జిల్లా నాయకుల న్యావనంది గోపాల్, మాజీ ఎంపిటిసి కిషోర్, బిజెపి నాయకులు పోచయ్య, పోశెట్టి, సాయిబాబా, రవి, సాయి గౌడ్, సాయి రెడ్డి తదితరులు ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ల ను పట్టుకున్న పొలిసులు

**బోధన్,15ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్సై నాగనాథ్ తెలిపారు. మంజీరా పరివాహక ప్రాంతం మండలంలోని హంగర్గ, కొప్పర్గ గ్రామాల నుండి బోధన్ వైపుగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీస్ సిబ్బంది దాడిచేసి పట్టుకున్నట్లు ఎస్సై నాగ్ నాథ్ పేర్కొన్నారు. వాహనాలను రూరల్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక, మొరం తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై నాగనాథ్ హెచ్చరించారు.



## సార్వత్రిక సమ్మెకు SSA ఉద్యోగుల మద్దతు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:** మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రేపు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సర్వ శిక్ష అభియాన్ (SSA) ఉద్యోగులు సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా IFTU జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్ల పట్ల ముఖ్యంగా సమగ్ర శిక్ష అభియాన్ (SSA) ఉద్యోగుల పట్ల తీవ్రమైన వివక్ష చూపుతున్నాయన్నారు. ఎస్.ఎస్.ఏ లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇప్పటికీ కనీస వేతనాలు లేవన్నారు. సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం కూడా అమలు కావట్లేదన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, SSA ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీచేసి, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో SSA కు అధిక నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ (SSA) ఉద్యోగులు రవికిరణ్, జాన్, సత్యపాల్, డప్పు దిలీప్, రాజేశ్వర్, ప్రభాకర్, నితిన్, గంగాధర్, రఘువీర్, మతిన్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**సిరికొండ, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండల కేంద్రంలోని బంజారా భవనం నందు గురువారం రోజు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భోగ్ బండార్ కార్యక్రమం కూడా నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల క్రీడాకారులు వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు. మొదటి బహుమతి కొండాపూర్ గ్రామానికి, రెండో బహుమతి ముషీర్ నగర్ గ్రామానికి వచ్చినట్లు వారు తెలిపారు ఇట్టి బహుమతుల ప్రధానోత్సవానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఈనెల 22వ తేదీన మండల బంజారా కమిటీ నందు హాజరవుతున్నారని అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తాహిర్ బిన్ హమ్దాన్ బంజారా కమిటీ అధ్యక్షులు లస్కర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చందర్, శివాజీ నాయక్, బాలకిషన్ నాయక్, గజన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



# గీతా కార్మికుల కుటుంబాల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ బిక్షం



కోటగిరి, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి

కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు గీత కార్మికుల కుటుంబాల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ బిక్షం గారి 102 వ జయంతి సందర్భంగా గీత కార్మికులు గౌడ కులస్తులు కోటగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ ధర్మ బిక్షం మూడు దఫాలుగా పార్లమెంటు సభ్యులుగా రెండు దఫాలుగా శాసనసభ్యులుగా కొనసాగారు తన శ్వాస ఉన్నంతవరకు గీత కార్మికుల కుటుంబాల కోసం పోరాడిన మహనీయుడు అన్నారు గీత సొసైటీలను ఏర్పాటు చేసి కార్మికులకు దారి చూపిన మహనీయుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో గీత కార్మికులు టి గంగాధర్ గౌడ్, బి సాయ గౌడ్, బి శ్రీకాంత్ గౌడ్, గీతా పని వాళ్ళ సంఘం ఉపాధ్యక్షులు బి వెంక గౌడ్, సహాయ కార్యదర్శి బి పందరి గౌడ్, కోటగిరి టిసిఎస్ అధ్యక్షులు డి శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు నాయకులు



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:

హైదరాబాదులో షబ్బీర్ అలీ నివాసంలో నిజామాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ 21వార్డు కార్పొరేటర్ పంచారెడ్డి నర్సుబాయ్ సూరి గారు, 47 వార్డు కార్పొరేటర్ మృదుల అరుణ్ గారు, మాజీ కార్పొరేటర్లు, విజిలెన్స్ డైరెక్టర్లు, నుడా డైరెక్టర్, ఆలయ కమిటీ డైరెక్టర్ బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లకు, మాజీ కార్పొరేటర్లకు శ్రీ షబ్బీర్ అలీ గారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు పట్టణ అధ్యక్షులు కేశ వేణు, మాజీ ఎం మ్మెల్సీ ఆకుల లలిత, సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామర్తి గోపి, యువజన కాంగ్రెస్ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరాల నిహార్,రాంభూపాల్, విజయ్ పాల్, గంగాధర్, దర్పల్లి అశోక్, రామర్తి కిషన్, మొహమ్మద్ అఫ్జల్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు...

రుద్రూర్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :



గిరిజన బిడ్డల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 282 వ జయంతి వేడుకలను గురువారం రుద్రూర్ మండల కేంద్రంలోని సులేమాన్ నగర్ గ్రామంలో గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్ లకు రక్షణ కల్పించాలని, దాడి చేసే వారి పైన చర్యలు తీసుకోవాలని సిపిఎం,సిఐటియు డిమాండ్

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:

. జిల్లాలో ఉన్న ట్రాన్స్ జెండర్ ల పైన దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని వాటిని అరికట్టే రక్షణ కల్పించాలని కోరుతూ ఈరోజు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి ట్రాన్స్ జెండర్లు ఉపాధి అవకాశాలు లేక బిక్షాటన చేస్తూ శుభకార్యాలలో పాల్గొని వారు అభిమానంతో ఇచ్చే వాటిని తీసుకొని జీవిస్తున్నటువంటి వారిపైన ఇటీవల పిల్లలను హరిస్తున్నారు అనే నెపంతో ట్రాన్స్ జెండర్ లను అనుమానిస్తూ దౌర్జన్యాలు చేస్తూ తీవ్రమైనటువంటి మానసిక శోభకు గురి చేస్తున్నారని రోజురోజుకు బిక్కుబిక్కుమంటూ జీవించే పరిస్థితి ట్రాన్స్ జెండర్ లకు ఏర్పడిందని వారు ఆవేదన వెలిబుచ్చారు ఇప్పటివరకు జిల్లాలో ఆదరించిన ప్రజలు జరుగుతున్న దుష్ప్రచారాలను



అపోహలను నమ్మి ఇటీవల జిల్లా కేంద్రంలోని గౌతమ్ నగర్ లో ఒకరిని విపరీతంగా కొట్టి ప్రాణాలు తీయడం జరిగిందని అదేవిధంగా దేగాంలో ఒకరిని బంధించి నిర్బంధించారని ఈ విధంగా దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అరికట్టి ట్రాంజెండర్లకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అంతకుముందు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి తమ సమస్యలను నినదించారు ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్ ల నాయకులు గంగ, జరీనా, అలక, రక్ష, హారతి, ప్రియా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ 285 వ జయంతి



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:

గిరిజన విద్యార్థి సంఘం లంబాడా కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినాయక్ నగర్ రుక్మిణి ఛాంబర్ వద్ద శ్రీశ్రీశ్రీ సద్గురు సంత సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం మరియు లంబాడాకుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ శ్రీ శ్రీ సద్గురు సంత సేవాలాల్ మహారాజ్ సేవాలాల్ గిరిజనులు మహారాజును దేవునిగా భావించి ఆయన జయంతిని పండుగలా జరుపుకుంటారు సేవాలాల్ మహారాజ్ గిరిజనులకు దశ దిశను చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతను బంజారా జాతి గొప్పతనాన్ని ప్రపంచాని కి చాటు గొప్ప వ్యక్తి సంత సేవాలాల్ మహారాజ్. అందుకే సంత సేవాలాల్ మహారాజ్ ను గిరిజన ఆరాధ్య దైవంగా భావిస్తారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వ్యతిరేకించి గిరిజనుల వృత్తిని సంస్కృతి సంప్రదాయాలను గొప్పతనాన్ని చాటి చెప్పిన వ్యక్తి సంత సేవాలాల్ మహారాజ్ . గిరిజనుల దైవమైన సంత సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరోజుతో వారం రోజులపాటు నిర్వహించాలి. సంత సేలాల్ మహారా జ్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం ఆప్షనల్ హాలిడే కాకుండా ప్రకటించి హైదరాబాద్ నడిబొడ్డు న సేవాలాల్ మహారాజ్ 108 అడుగుల విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. అలాగే వచ్చే సంవ త్సరం నాటికి ప్రస్తుతం ఉన్న 33 జిల్లా కేంద్రాలలో సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ భవనాలు ఏర్పాటు చేసి ఆ భవనంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం. లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరశురాం రాథోడ్ జి వి ఎస్ జిల్లా అధ్యక్షులు నేనావత్ క్షైత్రం రాథోడ్. ఎల్ హెచ్ పి ఎస్. సుందర్ సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రాందాస్. నాయకులు సందీప్. వంశీ.ప్రేమ్.శేఖర్. రమేష్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ షబ్బీర్ గారి 74వ జన్మదిన వేడుకలు నిర్వహించిన -NSUI

తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:

తెలంగాణ విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (NSUI) ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు మహమ్మద్ అలి షబ్బీర్ గారి 74వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ NSUI అధ్యక్షుడు కొమిర శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయం ఏర్పడడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అలీ షబ్బీర్ గారి కృషి ఎనలేనిది. అదేవిధంగా గతంలో రెండు సార్లు మంత్రిగా, ప్రస్తుతం ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులుగా ఉండడం చాలా గర్వకారణం. అదేవిధంగా తెలంగాణ విశ్వవిద్యాలయం ఏర్పాటులో కూడా మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మంత్రిగా ఉన్న సమయంలోనే యూనివర్సిటీ స్థాపించడం అనేది చాలా సంతోషకరమైన విషయం అనడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ NSUI ఉపాధ్యక్షులు అభినయ్, మహేష్, ప్రధాన కార్యదర్శులు సాగర్ నాయక్, అల్లూర్ రాజేందర్, శివ కుమార్, విద్యార్థులు, పొరుగు సేవల సిబ్బంది బికోజీ, సుధీర్, నవీన్, మాధురి తదితరులు అధిక మొత్తంలో పాల్గొనడం జరిగింది.




# బాధ్యతలు చెప్పటిన నుతన మున్సిపాల్ కమిషనర్



బోధన్ 15ఫిబ్రవరి (ప్రజా జ్యోతి): బోధన్ మున్సిపాలిటీ నూతన కమిషనర్గా వెంకటనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. నూతన కమిషనర్ను కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు తదితరులు అభినంధించి శుభాకాంక్షలు తెలిపారు.

## బోధన్ Acp గా బాధ్యతలు చెప్పటిన శ్రీనివాస్



బోధన్ 15 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి )

బోధన్ Acpగా శ్రీనివాస్ బాధ్యతలు చెప్పటారు కిరాణ్ కుమర్ నుండి ఆయన బోధన్ Acpగా చార్జ్ తిసుకున్నరు ఈయన IT సెల్ విభగం లొ పని చెసి బదిలి పై బొధన్ వచ్చరు .

# పారిశుద్ధ కార్మికులకు ఘనంగా సన్మానం

రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రత్యేక పారిశుద్ధ వారోత్సవాలు కార్యక్రమాలు పారిశు ద్ధ కార్మికుల సన్మానంతో ముగిశాయని మండల సూపరింటెంట్ గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని బాగేపల్లి, కూనేపల్లి, మండల కేంద్రంలో పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు పూలమాల శాలలతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈనెల ఏడవ తేదీ నుండి 14వ తేదీ వరకు గ్రామాలలో ప్రతిరోజు పారిశుద్ధ వారోత్సవాలలో భాగంగా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. 15వ తేదీన గ్రామపంచాయతీలో వారం రోజులపాటు సేవలందించినటువంటి పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేపట్టారు. అనంతరం కార్యదర్శిల ఆధ్వర్యంలో గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రమేష్ కుమార్, పాముల సాయిలు, పంచాయతీ కార్యదర్శులు రాజేంద్రరావు, శ్రీకాంత్ శివ కృష్ణ, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ ప్రదర్శనకు ఎంపికైన సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు





**సిరికొండ, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ ప్రదర్శనకు సత్యశోధక్ పాఠశాల చెందిన ఇద్దరి విద్యార్థుల ప్రాజెక్టులు ఎంపికైనాయని తెలుపుటకు సంతోషిస్తున్నాము. గత డిసెంబర్ మాసంలో జిల్లా స్థాయి ఆన్లైన్ ప్రదర్శనలో పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని సి. హెచ్. కృతిక తయారు చేసిన 'కార్న్ కాబ్ రోస్టింగ్ మెషిన్' (మొక్కజొన్న కంకులను కాల్చుటకు ఉపయోగపడు యంత్రం) మరియు 7వ తరగతి విద్యార్థి జి. అద్వైత్ రెడ్డి తయారు చేసిన 'పిలింగ్ ద గ్రైన్స్ ఆపరేటింగ్ మెషిన్' (ధాన్యాని కుప్పగా, ఆర బెట్టుటకు ఉపయోగపడు యంత్రం) ల పనితీరు ప్రాజెక్ట్ లను సమర్పించడమైనది. పాఠశాల గైడ్ టీచర్ సతీష్ పర్యవేక్షణలో అత్యుత్తమ ప్రతిభ నైపుణ్యలతో తయారుచేసి రూపొందించిన రెండు ఇన్స్పైర్ ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికకావడమైనది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు జిల్లా స్థాయిలో ఎంపికలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికకావడం సంతోషదాయకమని విద్యార్థులకు చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అందిస్తున్నామని తెలుపుటకు చక్కటి నిదర్శనమని, ఎంపికైన విద్యార్థులకు, సంపూర్ణ సహకారం అందించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పత్రిక ముఖంగా అభినందనలు తెలిజేయడమైనది.

## సేవలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వినయ్ రెడ్డీ



**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 15** మాక్లూర్ మండలం మాణిక్ భండర్ తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ప్రత్యేక పూజలు చేసి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తాండ కాంగ్రెస్ కార్యకర్తలు సుమన్, వినోద్, రాహుల్, పీర్ సింగ్, వెంకటేష్, రవి, సురేందర్, మహేందర్, తాండ పెద్దమనుషులు హరిసింగ్ నాయక్,కారోబార్ గంగారాం మరియు మాక్లూర్ మండల ఎంపిటిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, సొసైటీ చైర్మన్ అశోక్,వైస్ చైర్మన్ శేఖర్,జైల్ సింగ్,నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



# షబ్బీర్ అలీ గారి జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల వితరణ

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్ గారి ఆదేశాల మేరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్ అలీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకుడు నరాల రత్నాకర్ గారి సౌజన్యంతో ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్ గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష పాడ్ లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్



నరాల నిహార్ గారు, వరద బట్టు వేణు రాజ్ మాట్లాడుతూ గతంలో NSUI నాయకుడు నుంచి మొదలుపెట్టుకొని ఈరోజు ఎమ్మెల్యేగా మంత్రిగా ఎమ్మెల్సీగా ప్రతిపక్ష నేతగా ప్రజలకు అనేక విధాలుగా సేవలందించి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అనేకఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మా నాయకుడు షబ్బీర్ అలీ సార్ గారు అని, ప్రజా ప్రతినిధిగా అనేక అభివృద్ధి పనులు చేపించి ప్రజా సమస్య సమస్యల పరిష్కారం కొరకు అహర్నిశలు శ్రమించిన వ్యక్తి షబ్బీర్ అలీ సార్గారని, కార్యకర్తకు ఏ



కష్టం వచ్చినా నేనున్నాను అంటూ భరోసానిస్తూ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికి రెప్పలా కాపాడిన వ్యక్తి మా షబ్బీర్ అలీ సార్ గారని ఆయన అన్నారు. గత 40 సంవత్సరాలుగా ప్రజాసేవలో నిమగ్నమైన షబ్బీర్ అలీ గారు ప్రస్తుతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారునిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆయన కు ఉన్న అనుభవం ఆయా వర్గాల సమస్యల పట్ల ఆయనకున్నఅవగాహన తో ఆయన ప్రభుత్వానికి ఇచ్చే సలహాలు, సూచనలు తద్వారా ప్రభుత్వంతీసుకునే నిర్ణయాలు కచ్చితంగా భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల అభ్యున్నతి కోసం ఉపయోగపడతాయని ఆయన అన్నారు. నిరంతర ప్రజా సేవకుడు మా షబ్బీర్ అలీ సార్ గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులుచేపట్టాలని రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలని తాము ఆకాంక్షిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో. NSUI జిల్లా ఉపాధ్యక్షులు నిఖిల్ రెడ్డి, సందీప్ రెడ్డీ, సాయి, సందీప్, రనిల్, సచిన్, సత్విక్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అత్యుత్తమ మండలం గా తీర్చిదిద్దిన ఘనత ఎంపీడీవో నాగవర్ధన్ ది

### బదిలీపై వెళ్తున్న నాగవర్ధన్ కు ఘన సన్మానం

### దీర్ఘకాలం మండలంలో సేవలందించిన ఎంపీడీవో .



**(ప్రజాజ్యోతి- నందిపేట్)** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన దీన్ దయాల్ ఉత్తమ అవార్డును అందుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఎంపీడీవో నాగవర్ధన్ కు ఎంపీపీ వాకిడి సంతోష్ ఆధ్వర్యంలో గురువారం ప్రజాప్రతినిధులు మండల నాయకులు మండల కార్యాలయం ఆవరణలో ఘనంగా సన్మానం చెసి వేడుకలు పలికారు.ముఖ్య అతిథిగా వచ్చిన జడ్ పి డిప్యూటీ సి ఈ ఓ వరద రాజన్ మాట్లాడుతూ "అధికారులు అందరూ ప్రజల దగ్గరికి వెళ్లి వాళ్ళతో మమేకం కావాలి వాళ్ళ కష్టసుఖాలు తెలుసుకోవాలి " అని ఉన్నత అధికారులు ఇచ్చే సూచనలను తూచా తప్పకుండ పాటించే మొదటి అధికారి నాగవర్ధన్ అని కొనియాడారు. త్వరలో జిల్లా అధికారిగా ప్రమోషన్ తీసుకోబోతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీడీవో సూచనలు సలహాల తోనే మండల ప్రజా ప్రతినిధులు పనిచేయడం వలనే మండలానికి ఉత్తమ మండల అవార్డు వచ్చిందని, నాగవర్ధన్ తో ఎంపీపీగా పనిచేసినందుకు నేను చాలా గర్వంగా ఫీల్ అవుతున్నని వాకిడి సంతోష్ పేర్కొన్నారు.

ఉద్యోగం ఒక బాధ్యత.

ఉద్యోగం రాగానే! సంబరపడిపోకుండా ప్రజలకు న్యాయంగా సేవ చేయాలనే మంచి ఉద్దేశ్యం తో పని చేసినప్పుడు మాత్రమే ప్రజల అధికారిగా ప్రజల గుండెల్లో చిరకాలం ఉంటామని ఆ దిశగా అధికారులు అందరూ పనిచేయాలని బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో నాగవర్ధన్ కోరారు.

ప్రమోషన్ వద్దు ఎంపీడీవో నే ముద్దు.. మండల నాయకులు- అధికారుల సహకారం వల్లనే నందిపేట్ మండలన్ని అభివృద్ధి చేయడానికి శయాశక్తుల కృషి చేయడం వలనే ప్రజల గుండెల్లో ఉన్న అని తెలిపారు. నాకు ప్రమోషన్ అవసరం లేదాని ఎంపీడీవో పదవే చాలని భావోద్వేగాముతో అన్నారు. ఎంపీడీవో గా ప్రజలతో నాయకులతో అధికారులతో మంచి సంబంధాలు వుంటాయని దాంతో ప్రజా సమస్యల పరిస్కరం కొరకు కృషి చేయవచ్చని వివరించారు.

బైపాస్ రోడ్డు- ఉమ్మెడ బ్రిడ్జి.

ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతు నిజామాబాద్ - నిర్మల్ జిల్లాలను కలిపే గోదావరిపై వారాది అయిన పంచగూడి బ్రిడ్జి నిర్మాణానికి తన వంతుగా కృషిచేసి రెండు జిల్లాలను కలిపిన గొప్ప అధికారి అని వెల్మల్ బైపాస్ రోడ్, నందిపేట్ మండల కార్యాలయం పక్కన గల బైపాస్ రోడ్డు కొరకు విశేష కృషి చేసి రైతులను ఒప్పించి భూసేకరణ చేయించి బై పాస్ రోడ్డు లతో నందిపేట్ మండలానికి వన్నెతెచ్చారని ఆయన కృషిని కిర్తించారు.

నందిపేట్ మండల లో 2011 నుండి దాదాపు 13 సంవత్సరాలుగా పనిచేసి కామారెడ్డికి బదిలీపై వెళున్న ఎం డి ఓ నాగవర్ధన్ కు సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు నాయకులు ఘనంగా సన్మానించారు.

## వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 15** మాక్లూర్ మండల కేంద్రంలో గురువారం కారొబార్ సంఘం జిల్లా అధ్యక్షుడితో పాటు మాజీ ఎంపీటీసీలు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.మాక్లూర్ మండలం అమ్రాద్ గ్రామ నాయకులు సూరాజి సుధాకర్ (కరోబార్ సంగం జిల్లా అధ్యక్షులు),బొర్ర నందకుమార్ (మాజీ ఎంపిటిసి), మల్ల గౌడ్ (మాజీ సర్పంచ్), లక్కపాటి దేవేందర్,ఆసది రాములు,తొందూర్ రమేష్, సూరజి రాజు,ఉమ్మాయి వడ్డెన్న, లక్కపాటి అశోక్,నీరడి ప్రవీణ్, నడిపొల్ల ఒడ్డెన్న కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాక్లూర్ మండల ఓబిసి సెల్ అధ్యక్షులు రొడ్డ భాస్కర్,అమ్రాద్ గ్రామ అధ్యక్షులు కోలుకొండ రమేష్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వఉద్యోగ వ్యతిరేక విధానాలకు నిరసనగామన హక్కుల సాధన కొరకై ఉద్యమిద్దాం రండి... తరలి రండి ...

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:** ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (అఖిలభారత ఉద్యోగ సమైక్య) పిలుపు మేరకు జాతీయఉపాధ్యక్షులు, TNGOs రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మారం జగదీశ్వర్ గారి ఆదేశంతో, టీఎన్జీవో యూనియన్ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో, ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీ అలుక కిషన్ గారి అధ్యక్షతన ,తేదీ:16-03-2024(శుక్రవారం) మ.1 గం.కు భోజన విరామ సమయంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (IDOC) ముందు భోజన విరామ నిరసన కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులప్రధాన సమస్యలు సిపిఎస్ రద్దు చేసి, పాత పింఛన్ విధానాన్ని పునరిద్ధరించుట, ఇన్కమ్ టాక్స్ పరిమితిని 10 లక్షలకు పెంచుట, ఔట్ సోర్సింగ్ , కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయుట, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయుట ఇతర డిమాండ్ల సాధనకై నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున... టీఎన్జీవో అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, క్లాస్ ఫోర్& డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు,మహిళా ఉద్యోగ సోదరీమణులు, అన్ని శాఖల టిఎన్జీవో ప్రాథమిక సభ్యులు మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సకాలంలో విచ్చేసి నిరసన కార్యక్రమంలో పాల్గొని మన హక్కుల సాధన కొరకు కలిసికట్టుగా ఉద్యమిద్దాం... రండి... తరలిరండి... మీ.నేతికుంట శేఖర్, జిల్లా కార్యదర్శి, టిఎన్జీవో జిల్లా సంఘం,





# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## జడ్పి చైర్మెన్ విఠల్ రావు





**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 15**
మండలంలోని మాదాపూర్ గ్రామంలో జడ్పి చైర్మెన్ విఠల్ రావు పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత గ్రామాలలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రత్యేక పారిశుద్ధ వారోత్సవాల కార్యక్రమం గురువారంతో ముగియడం జరిగింది. ఇందులో భాగంగా పారిశుద్ధ కార్మికులకు సన్మాన కార్యక్రమాలు చేపట్టారు. పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈనెల 7వ,తేదీ నుండి 14వ,తేదీ వరకు గ్రామాలలో ప్రతిరోజు పారిశుద్ధ వారోత్సవాలలో భాగంగా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. 15వ తేదీన గ్రామపంచాయతీలో వారం రోజుల పాటు సేవలందించినటువంటి పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేపట్టారు. అనంతరం కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామ సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ క్రాంతి,పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది తదితరులు,పాల్గొన్నారు.

# సేవలల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 15**
మాక్లూర్ మండలం మనిక్ భండార్ తండా,అమ్రద్ తండాలలో సేవలల్ జయంతి వేడుకల్లో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. సేవలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తండా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తండా ప్రజలు నిత్యం ప్రకృతితో మమేకమై ఉంటారని తండా ప్రజలు మంచికి ప్రతిరూపం అని సేవలాల్ జయంతి నీ ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలని కోరారు. తండా అభివృద్ధి కి మొదటి ప్రాధాన్యం ఇస్తానని పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాక్లూర్ ఎంపీడీవో క్రాంతి,పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాకు విద్యార్థులు దూరంగా ఉండాలి

*గంజాయి లాంటి మతుపదార్థాలకు దూరంగా ఉండాలి*

*మహిళలు, యువతులు వేధింపులకు గురైతే ధైర్యంగా తెలపాలి*

*జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్*



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 15,ప్రజాజ్యోతి:** గంభీరావుపేటలోని కేజీ టు పీజీ ఆవరణలో విద్యార్థిని, విద్యార్థులకుదషీటీం ఆధ్వర్యంలో ఉమెన్ సేఫ్టీ, మహిళల రక్షణ చట్టాలు, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై, సోషల్ మీడియా, సైబర్ నేరాలు, గంజాయిలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ మహిళలు,విద్యార్థినులు వేధింపుల నుండి బయట పడేందుకు ధైర్యంగా ముందుకు వెళ్ళడమే మార్గామని సూచించారు. విద్యార్థినిలు పోకిరీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేదింపులకు సంబందించి ఏదైనా చిన్న సంఘటన జరిగిన వెంటనే ఇంట్లో తల్లిదండ్రులకు గానీ, టీచర్స్ కు గానీ తెలియజేయాలని అన్నారు. ఎవరైనా తమ పట్ల చిన్న తప్పు చేసేందుకు ప్రయత్నిస్తున్న ముందుగానే గుర్తించి, అలాంటి వారిని దూరంగా ఉంచాలన్నారు. జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్ విద్యా సంస్థలు, బస్టాండ్ లు, మహిళలు పని చేసే ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో డ్రెస్ లలో నిరంతరం పోకిరీలపై నిఘా ఉంచుతూ మహిళా చట్టాలపై వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425కు పిర్యాదు చేస్తే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని, సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులు పంపే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేసారు. సైబర్ నేరాల బారినపడి ఎవరైనా తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నంబరుకు ఫోన్ చేసి వివరాలను అందించగలిగితే సైబర్ నేరగాల ఖాతా నుండి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు. ఎస్పీ వెంట డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సిఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రామ్మోహన్, షీటీం ఏఎస్ఐ ప్రమీల సిబ్బంది ప్రియాంక, రమాదేవి, శ్రీధర్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# దివ్యంగురాలుకు కృత్రిమ కాలు ఎర్పాటు చేయించిన ఎమ్మెల్యే మదన్మోహన్

**కామారెడ్డి, ఫిబ్రవరి 15, ( ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గం శాసనసభ్యులు మదన్మోహన్ దివ్యాంగురాలుకు కాలు పెట్టించి మరోసారి మానవత్వం చాటుకున్నారు ఎమ్మెల్యే నాగిరెడ్డి పేట్ మండలం గోపాల్ పేట్ గ్రామానికి చెందిన మీనా అనే దివ్యంగురాలు పేద కుటుంబానికి చెందడం కారణంగా కృత్రిమ కాలు ఎర్పాటు చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ గారిని కోరగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు వెంటనే స్పందించి ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి మీనా కి కృత్రిమ కాలు ఎర్పాటు చేయించడం జరిగింది. గతంలో ఎంతోమంది ఎమ్మెల్యేలు పనిచేసిన మా వికలాంగుల్ని ఎవ్వరూ పట్టించుకోలేరు ఎమ్మెల్యే మదన్మోహన్ ఇప్పటివరకు నలుగురికి కాలు పెట్టించి కాలు లేని వికలాంగులకు అండగా నిలుస్తున్నందుకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఇట్లాంటి పెద్దమనుసున్న ఎమ్మెల్యేను మేము ఇంతవరకు చూడలేదు నియోజకవర్గంలో అభివృద్ధి పనులతో పాటు అందులకు కంటి ఆపరేషన్లు వికలాంగులకు కృత్రిమ కాళ్లు ఆపదలో ఉన్నవారికి ఆంబులెన్స్ తన సొంత డబ్బులతో సౌకర్యం కల్పిస్తున్నందుకు ఈ ఎమ్మెల్యే ఎల్లారెడ్డిలో గెలవడం మా ఎల్లారెడ్డి ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని కొనియాడారు. మీనా సమస్యను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చిన కాంగ్రెస్ నాయకులు నరసింహ రెడ్డి, సాయిద్ ఇమామ్, గులాం హుస్సేన్ ఈ దివ్యగురాలి యొక్క సమస్య ఎమ్మెల్యే గారికి తెలియజేశరు. వెల్లుట్ల పేట రాజగౌడ్, ముదెల్లి మోహన్ యాదవ్ , గండివెట్ ,ప్రవీణ్ గౌడ్ ఎమ్మెల్యే ఆదేశానుసారం హాస్పిటల్ లో దగ్గరుండి కాలు పెట్టించారు.

# బిజెపి, కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా నేడుజరిగే సమ్మెలో పాల్గొనండి

## సిఐటియు, తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ల పిలుపు

**కామారెడ్డి, ఫిబ్రవరి 15,( ప్రజాజ్యోతి)**
నేడు బిజెపి, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా జరిగే బంద్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం కామారెడ్డిజిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, సిఐటియు జిల్లా నాయకులు వెంకట్ గౌడ్ లు అన్నారు. గ్రామీణ భారత్ బంద్ ను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల నుడి కార్మిక చట్టాలను తొలగిస్తూ కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం నాలుగు పోడు బిల్లులు తీసుకువచ్చి కార్మికుల కోసం తయారు చేయబడిన 43 చట్టాలను తొలగించారని, వాటిని తొలగించి అంబేద్కర్ను అవమానపరిచారు అన్నారు. గతంలో 23 మంది ఉంటే పిఎఫ్ ఇవ్వాలన్న కార్మిక నిబంధనను ఈ నాలుగు పోడు చట్టాల ద్వారా తొలగించారన్నారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ కార్మికులకు గుర్తించాలని అన్నారు. ఇప్పుడు బిల్లుల వల్ల కార్మికులకు భద్రత లేకుండా పోతుందని వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కనీస వేతనం 26,000 ఉండాలని కార్మికులకు పోరాడుతుంటే బిజెపి నాయకులు మాత్రం రోజుకు 176 రూపాయలు ఇస్తే సరిపోతుందని ప్రకటనలు ఇస్తున్నారు అని అన్నారు. హిందూ హిందూ భాయ్ భాయ్ అంటూ దేశభక్తి అంటూ గొప్పలు చెప్పే బిజెపి ప్రభుత్వం దేశభక్తి అంటే ఉన్నది అమ్ముకోవడం కాదని, ప్రభుత్వ రంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్, రైల్వే తదితర వాటిని కార్పొరేట్ల మయం చేస్తూ అన్నిట్లో కార్పొరేట్ రంగాన్ని విస్తరిస్తూ కార్మికులకు, ఉద్యోగులకు, ప్రజలకు అన్యాయం చేస్తున్నారన్నారు. కరోణ సమయంలో మున్సిపల్ కార్మికులను, పారిశుద్ధ కార్మికులను మొదటి వారియర్ గా గుర్తించి వారి కాళ్లు కడిగారని నేడు వారి గురించి ఆలోచించడం లేదన్నారు. నేడు జరిగే భారత్ గ్రామీణ బంద్ కార్మికులకు కర్షకులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కోవడం కోసమేనని, ఈ భారత్ గ్రామీణ బందులో ఉద్యోగంలో కార్మికుల కర్షకులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. బిజెపి కేంద్రంలో అధికారం చేపట్టి పదేళ్లు గడుస్తున్న కాలంలో అన్ని రంగాలను కార్పోరేట్ చేతుల్లోకి వెళ్లాయన్నారు. ఇక మిగిలింది వ్యవసాయ రంగం ఒకటే మిగిలిందని దానిని కూడా కార్పొరేట్ చేతుల్లో పెట్టాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు.

# వేరుశనగ రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

**కనీస మద్దతు ధర కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి**

**ఎంఎస్పీ ఇస్తారా లేదా బోనస్ ఇస్తారా అన్నదానిపై స్పష్టత ఇవ్వాలి**

**శాసన మండలిలో ప్రత్యేకంగా ప్రస్తావించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**నిజామాబాద్ ఫిబ్రవరి 15: ప్రజాజ్యోతి**
వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఆ పంటకు కనీస మద్ధతు ధర కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు కౌన్సిల్ లో ఈ అంశాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీఎం సొంత జిల్లా అయిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న జడ్చర్ల, అచ్చంపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్లలో వేరశనగ రైతులు తీవ్ర ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఆ పంటకు క్వింటాలుకు రూ. 6377 కనీస మద్ధతు ధర ఉండగా... వ్యాపారస్తులు సిండికేట్ అయ్యి రూ. 5 వేలలోపు కొనుగోలు చేస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. రైతులను వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పంటలకు కనీస మద్ధతు ధర కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. వేరుశనగ పంటకే కాకుండా అన్ని పంటలకు కనీస మద్ధతు ధర కంటే తక్కువ ధర ఉంటే రూ. 500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, కాబట్టి కనీస మద్ధతు ధర కల్పిస్తారా లేదా బోనస్ ఇస్తారా అన్న విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.